01ATP03_01ATP03.qxd 03-05-2023 PM 11:07 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 04 మే 2023 పేజీలు : 04

# ప్రపంచాన్ని మార్చే ఆయుధం విద్య ఒక్కటే

- ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను చదవాలన్నదే సీఎం జగన్ లక్ష్యం - నేడు పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవ కార్యక్రమంలో మంత్రి ఉషాశ్రీ చరణ్





మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్ ,నియామక పత్రాలు అందజేస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**కళ్యాణదుర్గం టౌన్, మే 3 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలంలో బోరంపల్లి గ్రామ సమీపంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా నిర్వహిస్తున్న ఉద్యోగ విజయోత్సవ కార్యక్రమంను ముఖ్య అతిథిగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి. ఉషాశ్రీ చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచాన్ని మార్చే శక్తి విద్య ఒక్కటే.. రాష్ట్రంలో పేదల తలరాతలు మారాలంటే విద్య ఒక్కటే సరైన మార్గం అని నమ్మి రాష్ట్రంలో ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షిస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మనరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్య, ఉద్యోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మీ తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేస్తూ ప్రతి ఒక్కరూ జీవితంలో మంచి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. అనంతరం ఈ సంవత్సరం ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రత్యేకంగా నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో బోరంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి 37 మంది విద్యార్థులు పలు కంపెనీల్లో ఉద్యోగాలు సాధించడంచాలా సంతోషంగా ఉందని తెలియజేస్తూ ఉద్యోగాలు పొందిన 37 మంది విద్యార్థులకు నియామక పత్రాలను అందజేసి వారిని అభినందిచడం జరిగింది.

# ప్రతి మండలానికి ఓ ప్రత్యేక అధికారి

- స్పందన అర్జీలను గడువులోగా పరిష్కరించండి
- ఆధార్ అప్‌డేట్ పక్రియ వెంటనే పూర్తి చేయండి
- టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయి జిల్లా, మే 03, ప్రభాతవార్త ప్రతినిధి:**

నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి చూపేందుకు జిల్లాలోని 32 మండలాల్లో ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సంయుక్త కలెక్టర్ టి.ఎస్. చేతన్‌కు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం ఉండి హౌసింగ, స్పందన, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, తదితర అంశాలపై సంయుక్త కలెక్టర్ టి.ఎస్. చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డి.ఆర్.ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, రాఘవేంద్ర, తిప్పేనాయక్, హౌసింగ్ పిడి నరసయ్య, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్‌లతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాల్డఉతూ, హౌసింగ్ ఇళ్ళ పురోగతికై సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ కొండయ్య సహకారం తీసుకొని ప్రత్యేక అధికారులను నియమించాలని, ఒక్కో మండలాన్ని మూడు జోన్‌లుగా విభజించి తహశీల్దార్ ఎంపిడిఓ, హౌసింగ్ ఎఇలకు లే ఔట్లు, లబ్ధిదారుల వారీగా కొంత చొప్పున కేటాయించడం జరిగిందని, వీటిపై పర్యవేక్షణ చేయడం కోసం మండల స్పెషల్ ఆఫీసర్‌ను నియమించడం జరుగుతుందన్నారు. ఇళ్ళ నిర్మాణంలో పురోగతి ఏమీ బాగాలేదని, దీనిపై హౌసింగ పిడి మరింత దృష్టి సారించాలన్నారు. వచ్చే ఒకటి, రెండు నెలల్లోపు ఇళ్ళ నిర్మాణంలో పురోగతి కనిపించాలన్నారు. జిల్లాలో ఒక డివిజన్‌కు సంబంధించి హౌసింగ్‌పై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించడం జరుగుతందని, ఇందులో ఆయా శాఖల అధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొని ఏర్పాట్లు చేయాలన్నారు. స్పందన అర్జీలు 11 రీ ఓపెన్ లో ఉన్నాయని, అందులో 4 రెవెన్యూ, సర్వే, 3 హౌసింగ్, ఎస్‌పిడిసిఎల్‌కు సంబంధించిన కేసులు ఉన్నాయన్నారు. స్పందన గ్రీవెన్స్ పెండింగ్‌లో ఉన్న అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. రీ సర్వేకు సంబంధించి ఎంపిక చేసిన గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను ఎలాంటి పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి 0-5 యేళ్ళ చిన్నారుల ఆధార్ డేటా అప్‌డేట్ విసయంలో 61% పూర్తి చేయడం జరిగిందని, 6-19 యేళ్ళ మధ్య ఉన్నవారికి 71% అప్‌డేట్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో వెనుకబడిన మండలాల్లో వెంటనే పురోగతి చూపి అప్‌డేట్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ విషయమై ఎంపిడిఓలు శ్రద్ధ పెట్టి పని చేయాలని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం క్రింద మంజూరైన పనులను ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి స్థాయిలో ప్రారంభించి వేగవంతం చేయాలన్నారు.

# నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోండి..

- జిల్లా కలెక్టర్ గౌతమి - నాగిరెడ్డికాలనీ పాఠశాలలో నాడు-నేడు పనుల పరిశీలన, గజరాంపల్లి సచివాలయం తనిఖీ - డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంపై అసహనం, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలంటూ ఆదేశం





అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమి. , పాఠశాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి



ప్రజలతో మాట్లాడుతన్న జిల్లా కలెక్టర్ గౌతమి.

**పామిడి, మే 03 ప్రభాతవార్త**

నాడు-నేడు పనులను త్వరతగతిన పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమి అధికారులను ఆదేశించారు. స్థానిక నాగిరెడ్డికాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన నాడు-నేడు పనులను బుధవారం జిల్లా కలెక్టర్ గౌతమి పరిశీలించారు. పాఠశాలలో తరగతి గదులకు వేసిన రంగు పోవటం, గదుల్లో బూజుపట్టి ఉండటం, చిరిగిన చార్ట్‌లు దర్శనమివ్వటాన్ని చూసిన కలెక్టర్ అక్కడే ఉన్నటువంటి పాఠశాల హెచ్ఎంను పిలిచి చిరిగిన చార్ట్‌లను తొలగించి పాఠశాల గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రంగులు పోయిన తరగతి గదులకు వైట్‌వాస్ చేయించాలని ఎలాగు ఇక్కడ పనులు జరుగుతున్నాయి చిన్నచిన్న పనులు కూడా చేయించుకోకపోతే ఎలా అంటూ సుతిమెత్తగా హెచ్చరించారు. సమీపంలోని శిథిలావస్థకు చేరుకున్న మద్యాహ్నా బోజన పథకంకు సంబందించిన వంటగదిని పరిశీలించిన కలెక్టర్ మరమ్మత్తులు చేయించకుండా ఇక్కడ ఎలా వంట చేస్తున్నారని ఇప్పటికైనా వంటగదిని నాణ్యతతో నిర్మించాలని నేను మరోసారి ఇక్కడకు వచ్చినప్పటికి నిర్మాణాలు పూర్తి కావాలన్నారు. వర్షాల కారణంగా ఇక్కడి ప్రాంతంలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని డ్రైనేజీ కాలువలు సక్రమంగా లేకపోవటం కారణంగా మురుగునీరంతా రోడ్లపైనే పొర్లుతుందని తద్వార మా జీవన విధానం కష్టంగా మారిందని స్థానికులు కలెక్టర్‌కు తెలియజేయగా సమస్యను పరిష్కరిస్తామని ఆమె హామి ఇచ్చారు. ఇదేక్రమంలో డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉండటంతో అసహనాన్ని వ్యక్తం చేసిన కలెక్టర్ డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేసి పంపాలని ఎంపిడిఓ ప్రభాకర్‌ను ఆదేశించారు. మాకు నెలల తరబడి వేతనాలు అందటం లేదని గ్రామపంచాయతీ పారిశుద్ద్య కార్మికులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా సంబందిత అధికారులతో చర్చించి వేతనాలు సక్రమంగా అందించటానికి చర్యలు చేపడుతామని వారికి తెలియజేశారు. జాతీయ రహదారి ప్రక్కనే మిగతా 2 లో



వంటగదిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి.

# నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై దృష్టి పెట్టండి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

**అనంతపురం, మే 3 ప్రభాతవార్త బ్యూరో**

వైద్య ఆరోగ్యశాఖలలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర ఎం.గౌతమి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిఎమ్ అండ్ హెచ్ఓ, జిజిహెచ్, డిసిహెచ్ఎస్ ఆరోగ్యశ్రీ అధికారులు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌లతో వారి శాఖల పురోగతిపై సమీక్షించారు. అధికారులందరూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తమ శాఖల ప్రగతిని గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్యశాఖలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై దృష్టి పెట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. నాడు నేడు కింద 36 పిహెచ్‌సిల మెరుగుకు, మరమ్మత్తులు ఏ మేరకు పూర్తయ్యాయో ఆ వివరాలు తనకు అందించాలన్నారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన క్రింద పెండింగ్‌లో ఉన్న నిధుల వివరాలను తనకు తెలపాలన్నారు. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజనపై అవగాహన కల్పిస్తూ మరింత మందిని ఎన్‌రోల్ చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, డిఎమ్ అండ్ హెచ్ఓడా వీరబ్బాయి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రఘునందన్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.శ్రీదేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణవేణి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేడెక్కుతున్న ఉక్కు సెగ

- ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతలో తపోవనం నేషనల్ హైవే దిగ్బంధం.. భగ్నం చేసిన పోలీసులు
- సిపిఎం, సిఐటియు కార్యకర్తలు, పోలీసులు మధ్య తోపులాట
- బలవంతంగా సిఐటియు, సిపిఎం కార్యకర్తల అరెస్టు





నిరసన తెలియజేస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులు, కార్యకర్తలు , అరెస్టులు చేస్తున్న పోలీసులు

**అనంతపురం, మే 3 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కేంద్రంలోని తపోవనం నేషనల్ బైపాస్ వద్ద సిపిఎం, సిఐటియు కార్యకర్తలు ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాట కమిటీ పిలుపులో భాగంగా రాస్తారోకో చేయడానికి వెళ్లిన కార్యకర్తలను బలవంతం గా అరెస్టు చేశారు. దాదాపు 30 నిమిషాలపాటు నేషనల్ హైవేలో సిపిఎం, సిఐటియు కార్యకర్తలను నాయకులను అరెస్టు చేయడానికి 30 నిమిషాల పాటు శ్రమించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలో ఏం జరుగుతుందో ప్రజల భయంతో పరుగులు తీశారు. పట్టణంలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో ఉన్న సిఐలు, ఎస్సైలు దాదాపు 100 మంది పోలీసులు పెద్ద ఎత్తున రాస్తా రోకో కార్యక్రమాన్ని అడ్డుకోవడం జరిగింది. రాస్తారోకో కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి పోలీసులు సర్వశక్తులు ఉపయోగించి ఈ చీకటి ప్రభుత్వం తెల్లవారక ముందే చీకటి ప్రభుత్వం సిపిఎం నాయకులు రాజీవ్ కాలనీ ఉపసర్పంచు మసూద్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు వన్నూరు వలి ఖాన్, సిఐటియు నగర అధ్యక్షులు బాబు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏటిఎం నాగరాజును అరెస్టు చేశారు. ఈ అరెస్టులను సిపిఎం, సిఐటియు జిల్లా కమిటీలు తీవ్రంగా ఖండించాయి. అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తి లేదని మిగతా 2 లో

# పెన్నహోబిళ క్షేత్రంలో వైభవంగా 'ధ్వజారోహణం'

- శ్రీ లక్ష్మినరసింహస్వామి, శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు - రాత్రి భక్తిశ్రద్ధలతో కొనసాగిన శ్రీ లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం





ధ్వజారోహణ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం , శ్రీ లక్ష్మినరసింహుని ప్రాకారో త్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మే 3 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం శుద్ధ త్రయోదశి బుధవారం ఆలయంలో 'ధ్వజారోహణ' కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ప్రధాన ఆలయం ముందుగల ధ్వజస్తంభానికి సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజారోహణం గావించారు. అనంతరం శ్రీ లక్ష్మినరసింహ స్వామివారి మూలవిరాట్‌కు, కొండ క్రింద వెలసిన శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవారి మూలవిరాట్‌లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు మహాభిషేకం, అలంకరణ జరుగగా బలిహరణ, మంగళహారతి, రాత్రి దీక్షాహోమం, నిత్య హోమం, శాంతి హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు ఎ.ఎన్.ద్వారకానాథాచార్యులు, బాలాజీచార్, గుండుస్వామి, వాసుస్వామి పెద్దముష్టూరుకు చెందిన ఉత్సవ ఉభయ దాతలు తదితరులు పాల్గొన్నారు.

**ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలుకడమే ధ్వజారోహణం :** శ్రీ నారసింహుని ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఉందని అర్చకులు తెలిపారు. ప్రతి దేశానికి ఒక జెండా ఎలా వుంటుందో అదే తరహాలో స్వామివారికి ఒక పతాకం ఉందని దాన్ని గరుడ ధ్వజం అంటారన్నారు. గరుడుకి ఒక విశిష్టమైన శక్తి ఉందని అన్ని లోకాలకు తిరిగి శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని చెబుతాడని అందుకు గరుడు స్వామివారి ఆదేశాల మేరకు అష్ట దిక్పాలకులు, ముక్కోటి దేవతలను ఆహ్వానించగా వారు ఉత్సవాలకు తరలివస్తారన్నారు. ధ్వజారోహణ ప్రసాదం తింటే పిల్లలు లేని వారికి సంతాన ప్రాప్తి ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో దేవాలయంకు వచ్చేవారందరూ సమానమేనని ఎవ్వరికీ పూర్ణకుంభ స్వాగతం ఉండదని వివరించారు.

**నేత్రపర్వంగా శ్రీ లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం :**



మూలవిరాట్‌కు పూజ లు నిర్వహిస్తున్న దృశ్యం

ఆలయ సాంప్రదాయం ప్రకారం బుధవారం రాత్రి మిగతా 2 లో

# సరిహద్దు భద్రతపై నిఘా పెంచండి

## -జిల్లా ఎస్పి మాధవరెడ్డి


లేపాక్షి పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పి

లేపాక్షి, మే 3 ప్రభాత వార్త : ఈనెలలో కర్ణాటక ఎన్నికలు జరుగుతుండడంతో ఆంధ్ర, కర్ణాటక సరిహద్దుల్లో భద్రత పెంచాలని, ఎప్పటికప్పుడు సమాచారం అందుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని లేపాక్షి ఎస్ఐ మునీర్అహ్మద్‌కు సత్యసాయి జిల్లా నూతన ఎస్పి మాధవరెడ్డి సూచించారు. మంగళవారం రాత్రి పరిగిమండలంలోని మోద చెక్‌పోస్టు, తూముకుంట చెక్‌పోస్టు, లేపాక్షి లోని నగిరకగేర సరిహద్దు చెక్‌పోస్టులను తనిఖీ నిర్వహించిన అనంతరం లేపాక్షి పోలీసుస్టేషన్ పరిసరాలను ఎస్పి సందర్శించారు.

## బెంగళూరు ఆసుపత్రిలో పెన్షన్ అందచేసిన వాలంటీర్

లేపాక్షి, మే 3 ప్రభాతవార్త : అనారోగ్యంతో బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిసలమానేపల్లికి చెందిన సరస్వతిఅమ్మ అనే వృద్ధురాలికి ఈ నెల పెన్షన్ మొత్తాన్ని వాలంటీర్ శైజల అందచేశారు. సరస్వతమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని కుటుంబ సభ్యులు తెలపడంతో వాలంటీర్ బెంగళూరులోని సిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందున్న సరస్వతిఅమ్మకు పెన్షన్ మొత్తాన్ని అందచేసి తన ఔదార్యాన్ని చాటుకుంది.


ఫించన్ అందచేస్తున్న దృశ్యం

## కర్ణాటక ఎన్నికల దృష్ట్యా చెక్‌పోస్టు ఏర్పాటు


తనిఖీలు చేస్తున్న డిఎస్పీ

శెట్టూరు, మే 3 ప్రభాతవార్త : అనంతపురం ఎస్పి ఆదేశాల మేరకు కర్ణాటక ఎలక్షన్స్ దృష్ట్యా శెట్టూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో శెట్టూరు గ్రామంలోని డీసెంట్ ధాబా దగ్గర, తిప్పనపల్లి గ్రామంలో హై స్కూల్ దగ్గర చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, ఎలాంటి ఇల్లీగల్ మనీ, లిక్కర్, బోగస్ ఓటర్స్, గిఫ్ట్స్ మొదలగునవి వెళ్లకుండా అన్ని వెహికల్స్‌ను చెక్ చేశారు. అలాగే బుధవారం డిఎస్పి కళ్యాణదుర్గం రెండు చెక్‌పోస్టులను చెక్ చేసి ఎస్ఐ, స్టాఫ్‌కు తగు సూచనలు అందించారు.

# డ్రిప్ పై అవగాహన

శెట్టూరు, మే 3 ప్రభాతవార్త : మండలంలోని పెరుగు పాళెం పంచాయితీ బుడ్డయ్య దొడ్డి గ్రామంలో ఏపిఎంఐపి, ఉద్యాన శాఖ వారు. డ్రిప్పు యొక్క వాడకం గురించి రైతులకు వాటి ఉపయోగం గురించి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి వాటి యొక్క ఉపయోగాల గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని చేపట్టిందని రైతులకు ఎవరికైనా కావలసినవారు స్థానిక ఆర్ బికెసెంటర్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏ కంపెనీ కావాలో అది రైతుల ఇష్టమని ఇందులో దళారులకు అవకాశం లేకుండా ఉంటుందని స్థానిక ఎంఐఏఓ ఇ.అశ్విని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హస్తా కంపెనీ ప్రతినిధి సత్యన్న, రైతులు పాల్గొన్నారు.


డ్రిప్ యొక్క ఉపయోగాన్ని వివరిస్తున్న ఎంఐఏఓ


రాజేష్ (ఫైల్‌ఫోటో)

## విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి

హిందూపురం టౌన్, మే 3 ప్రభాతవార్త : చౌలూరు పంచాయతీ కారుడిపల్లి గ్రామంలో బుధవారం విద్యుత్‌షాక్‌తో రాజేష్ (19) అనే యువకుడు మృతి చెందాడు. గ్రామంలోని నిర్మాణంలో వున్న ఓ ఇంటిలో సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టేందుకు రాజేష్ ప్రయత్నిస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై యువకుడు మృతి చెందాడు. రాజేష్ కూలి పని చేస్తూ జీవనం సాగించేవాడు.

## అనారోగ్యంతో వైసీపీ నేత మచ్చ ఆంజనేయులు మృతి

### -నివాళులర్పించిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



మృతదేహంవద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మే3 ప్రభాతవార్త : వ జ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామానికిచెందిన వైసీపీ నాయకుడు మచ్చ ఆంజనేయులు (50) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలియగానే ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావులకేశవ్, మాజీఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి గ్రామానికిచేరుకొని మృతదేహాన్నిసందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగదీష్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సోమశేఖరరెడ్డి, నాయకులు శివలింగప్ప, కె.గోవిందు, వైద్యనాథ్‌రెడ్డి, మల్లేసి, మారెన్నలు, సి.ఎర్రిస్వామి ఉన్నారు. కాగా రేణిమాకులపల్లి సర్పంచ్ బోయ రామాంజినేయులు, ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## రథోత్సవంరోజు సమస్యలు తలెత్తకుండా చూసుకోండి

### - కూలిపోయిన రథం, ప్రత్యామ్నాయ రథాన్ని పరిశీలించిన డీఎస్పీ యు.నరసింగప్ప


సిద్ధం చేసిన కొత్త రథాన్ని పరిశీలిస్తున్న గుంతకల్లు డీఎస్పీ

ఉరవకొండ, మే 3 ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన మరమ్మతుల సమయంలో గతనెల 29వ తేదీన కూలిపోయిన రథాన్ని, 10వ తేదీన రథోత్సవం రోజు లాగడానికి ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చిన మరొక నూతన రథాన్ని గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప బుధవారం పరిశీలించారు. ఆలయానికి చేరుకున్న ఆయన రథం కూలిపోవడానికి కారణాలపై ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్‌తో ఆరా తీశారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానమైన రథోత్సవ కార్యక్రమానికి ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చిన రథం గూర్చి వివరాలు తెలుసుకున్నారు. కొండపైన శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంట ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, రూరల్ సీఐ బి.శేఖర్ సిబ్బంది ఉన్నారు.

# గంగమ్మ విగ్రహ ప్రతిష్టకు వడ్డె వెంకట్ ఆర్థిక సాయం


గంగమ్మ విగ్రహప్రతిష్టకు ఆర్థిక సమాయం అందిస్తున్న వడ్డె వెంకట్

శ్రీ సత్యసాయి జిల్లా, మే 03, ప్రభాతవార్త ప్రతినిధి: ఓడిసి మండలం మిట్టపల్లి పంచాయతీ వనుకువారిపల్లిలో గంగమ్మ విగ్రహ ప్రతిష్టకు తెదేపా వడ్డెర సాధికారత సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు బుధవారం గ్రామస్తులు వడ్డె వెంకట్‌ను ఘనంగా స్వాగతం పలికారు. వడ్డె వెంకట్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలల్లో ఈ వైకాపా రాక్షస పాలనకు చరమగీతం పాడి తెదేపా గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధుల చుట్టూ బిసి నాయకులు, ప్రజలు తిరగే రోజులు పోవాలని,ప్రజా ప్రతినిధులే బిసి నాయకులు, కార్యకర్తల చుట్టూ తిరిగే రోజులు రావాలని అందుకు తెదేపాను గెలిపించడమే సరైన నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమంలో వణుకువారిపల్లి బాబు, ఎంపిటిసి శీన, బిసి సెల్ నాగరాజు, టైలర్ జయరాం, కోల్లకుంట్ల నాగరాజు, చిలమత్తూరు వెంకటేష్, వెంకటాపురం నాగరాజు, పాలేపల్లి వెంకటేస్, ఈశ్వర్, అంజి,చెక్‌పోస్టు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలోకి ప్రవేశించే వాహనాల తనిఖీ

### - కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టులను పరిశీలించిన డిఎస్‌పి నరసింగప్ప

విడపనకల్లు, మే 3 ప్రభాతవార్త : రాష్ట్రం నుండి కర్ణాటకలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని చెక్‌పోస్టు సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన మండలంలోని విడపనకల్లు, డోనేకల్లు, హావళిగిలో ఏర్పాటు చేసిన కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టులను అనంతపురం జిల్లా ఎస్పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం గుంతకల్లు డిఎస్‌పి నరసింగప్ప పరిశీలించారు. చెక్‌పోస్టు సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ముందుగా వాహనాల నమోదు రిజిస్టర్ పరిశీలించాలన్నారు. వాహనాల రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. అక్రమంగా మద్యం, డబ్బు, మారణాయుధాలు తరలించకుండా నిరంతరం వాహనాలను తనిఖీలు చేయాలని, ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. చెక్‌పోస్టుల వల్ల బస్సులు, కార్లు, లారీలు ఇతర వాహనాలను నిలిపి పరిశీలిస్తున్నామని కార్లలో వెళ్లే ప్రతి ప్రయాణికుని బ్యాగులను తనిఖీ చేస్తున్నామని అనుమానం వున్న వాహనాలను తనిఖీ పూర్తయిన తరువాతే వదులుతున్నామన్నారు. ఈ తనిఖీల్లో వాహనాల నెంబర్, సెల్‌ఫోన్ నెంబర్, ఎక్కడి నుండి ఎక్కడికి వెళుతున్నాయన్న తదితర వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, సబ్‌ఇన్‌స్పెక్టర్ రమణరెడ్డి, ఎఎస్ఐ వెంకటరమణ, కానిస్టేబుళ్లు మౌనేష్, నరసింహులు, మూర్తి పాల్గొన్నారు.


వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి

## రేషన్‌కార్డుకు జొన్నల పంపిణీ ప్రారంభించిన ఎంపిపి, తహశీల్దార్

విడపనకల్లు, మే 3 ప్రభాతవార్త : ఈ నెల నుండి రేషన్ కార్డుకు బియ్యం, చక్కెర, కందిపప్పుతో పాటు జొన్నలు పంపిణీ చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గడేకల్లు గ్రామంలో జొన్నలు, రాగులు పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిపి కరణం పుష్పావతి, తహశీల్దార్ బ్రహ్మయ్య, సిఎస్‌డిటి లక్ష్మీదేవిల సమక్షంలో ఎంపిడియు ఆపరేటర్ల ద్వారా జొన్నలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.వీటిని కార్డుదారులుసద్వినియోగంచేసుకోవాలని వారు సూచించారు. అవకతవలకు పాల్పడితే చర్యలు తీసుంటామని ఎండియు ఆపరేటర్లు, డీలర్లను వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు చత్రనాయక్, రంగస్వామి, సర్పంచు సుశీల, వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, ఉమాశంకర్, మాధవరెడ్డి, భీమలింగప్ప, రేషన్ డీలర్లు, పాల్గొన్నారు.


జొన్నలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి


మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

విడపనకల్లు, మే 3 ప్రభాతవార్త : మండలంలోని కరకముక్కల గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు రామన్న మనవడు వివాహానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, విడపనకల్లు మండల వైకాపా నాయకులు కరణం భీమిరెడ్డి, ఎంపిటిసిలు ఓబులేష్, మల్లికార్జున, సర్పంచు రామాంజనేయులురెడ్డి, హంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌నారాయణకు మాస్టర్ ఆఫ్ ఫిలాసఫి ప్రధానం

### - చెంచుల స్థితిగతులపై అధ్యయనంతో దక్కిన మాస్టర్ ఆఫ్ ఫిలాసఫి


శంకర్‌నారాయణ

మడకశిర, మే 3, ప్రభాతవార్త : మారుమూల ప్రాంతమైన మడకశిర మండలం చంద్రకచెర్ల కుగ్రామంకు చెందిన మహేశ్వరమ్మ, సదానందం దంపతుల కుమారుడైన శంకర్‌నారాయణ చెంచుల స్థితిగతులపై పరిశోధన చేసి మాస్టర్ ఆఫ్ ఫిలాసఫి పట్టాను పొందాడు. చంద్రకచెర్లకు చెందిన సదానందం వృత్తిరీత్యా శ్రీశైలం దేవస్థానంలో దేవాలయం సూపరిటెండెంట్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు. ఇతని కుమారుడైన శంకర్‌నారాయణ శ్రీశైలంలోనే ప్రాథమిక విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. అనంతరం పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయంలో ఎంఏ అభ్యసించి విశిష్ట శ్రేణిలో ఉత్తీర్ణుడైనాడు. ముఖ్యంగా శ్రీశైలం అటవీ ప్రాంతలో నివసిస్తున్న చెంచుల జీవన విధానం వారియొక్క సామాజిక, ఆర్థిక స్థితిగతులపై పరిశోధన సాగించి 125 పేజీలతో ముద్రిత గ్రంథమును సిద్దపరచి విశ్వవిద్యాలయంకు సమర్పించడంతో ఎంఫిల్ అవార్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్‌నారాయణ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితోనే డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీని కూడా పూర్తి చేస్తానని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో విద్యార్థులు ఉన్నత చదువుల కోసం వెళ్లడానికి వెనుకంజ వేస్తున్న పరిస్థితుల్లో శంకర్‌నారాయణ ఉన్నత చదువుల కోసం వెళుతుండటం పట్ల పలువురు అభినందించారు.

# రాప్తాడులో టీడీపీకి షాక్

### - టిడిపి నుంచి 39 కుటుంబాలు వైఎస్ఆర్‌సిపిలో చేరిక


వైసీపీ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి, మే 3 ప్రభాతవార్త : మండలంలోని తరగకుంట, వేపకుంట గ్రామాలకు చెందిన టీడీపీకి చెందిన 39 కుటుంబాలు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైసీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ.. పరిటాల కుటుంబానికి 35 సంవత్సరాలు పార్టీకి సేవ చేసినప్పటికీ తమకు గుర్తింపు ఇవ్వకపోవడంతో, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపిటిసి నలప్పగారి కృష్ణారెడ్డి, వైస్ సర్పంచు శ్రీనివాసరెడ్డి, రామలింగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీకి ఆర్యవైశ్య సమాజం మద్దతు ఎప్పుడూ ఉంటుంది

బళ్లారి, మే03, ప్రభాతవార్త ; సమాజంలో అత్యంత గౌరవంగా సౌమ్యులుగా ఉండే ఆర్యవైశ్య సమాజం ప్రజలను తానెంతో ఇష్టపడతానని బళ్లారి నగరంలో ఆర్యవైశ్య సమాజం ప్రజలతో, వారి పెద్దలతో తనకు అవినాభావ సంబంధం ఉన్నదని, కుటుంబంలో సభ్యుడిగా తనను గౌరవిస్తున్నారని, ఇంతకంటే తనకు ఏమి కావాలని బళ్లారి సిటీ క్షేత్రం బీజేపీ అభ్యర్థి, ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని అగడిమారెప్ప కాంపౌండ్‌లో జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈసారి కూడా తనకు ఓటువేసి గెలిపిస్తారన్న ఆకాంక్షను వ్యక్తం చేసిన గాలి సోమశేఖర్‌రెడ్డి తమ మద్దతు బీజేపీకి కచ్చితంగా ఉంటుందని సమాజం నాయకులు మాట ఇచ్చారని చెప్పడం సంతోషకరంగా ఉన్నదన్నారు. సమాజం నాయకులు డా.డి.ఎల్.రమేష్‌గోపాల్, బుడా అధ్యక్షుడు మారుతిప్రసాద్, కోలా రాధాకృష్ణ, జయప్రకాష్‌జె.గుప్త, రామకృష్ణ, సుబ్బురాజ్, వెంకటేష్‌లు తదితరులు తాము బీజేపీకి మద్దతునిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో తమ సమాజానికి చెందిన మారుతిప్రసాద్‌కు బుడా అధ్యక్ష పదవి కల్పించడం అభినందనీయమని సమాజం ప్రముఖులు ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డిని శ్లాఘించారు.


ఆర్యవైశ్య సమాజం ప్రముఖులతో సమావేశమై ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

## 5న బళ్లారిలో ప్రధాని మోదీ బహిరంగ సభ

### - బీజేపీ నేతృత్వంలో చురుగ్గా జరుగుతున్న వేదిక ఏర్పాట్లు


పత్రికాగో గోష్టిలో మాట్లాడుతున్న బీజేపీ జాతీయ నాయకుడు లక్ష్మణ్. చిత్రంలో బళ్లారి ఎన్నికల ఇన్‌చార్జి జితేంద్రారెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు మురహరగౌడలు ఉన్నారు.

బళ్లారి, మే03, ప్రభాతవార్త ; ఈనెల 5వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ప్రధాని నరేంద్రమోదీచే ఎన్నికల ప్రచారం బహిరంగసభ జరుగుతుందని పార్టీ జాతీయ నాయకుడు లక్ష్మణ్ తెలిపారు. నగరంలోని కప్పగల్ రోడ్డులో బహిరంగ సభ జరిగే మైదానంలో ఏర్పాట్లు పర్యవేక్షణ అనంతరం పత్రికాగోష్టిలో మాట్లాడారు. ప్రధాని మోదీ రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీలు, బహిరంగ సభలు జరుపుతుండడంతో రాష్ట్రంలో బీజేపీ గెలుపు నల్లేరుపై నడక అని పేర్కొన్నారు. ప్రధాని సభలు చూసి ఆందోళన చెందిన కాంగ్రెస్ నాయకులు మోదీపై అవహేళనకర వ్యాఖ్యలు చేస్తుండడం వారి వక్రబుద్ధికి కారణమని తెలిపారు. బీజేపీ ఉత్తమ పాలన, రిజర్వేషన్ పెంపు తదితర సంక్షేమ యోజనల గురించి సహించలేక కాంగ్రెస్ గ్యారెంటీ స్కీమ్‌లు తెస్తున్నట్లు చెబుతుందన్నారు. ఎన్నికల ప్రణాళికలో ఆహారం, విద్య తదితర ఆరు యోజనలు ప్రకటించిందని చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భజరంగదళ్‌ను నిషేధిస్తామంటూ కాంగ్రెస్ ప్రణాళికలో చెప్పడం, హనుమాన్ భక్తుల్ని రెచ్చగొట్టారని పేర్కొన్నారు. మోదీ బహిరంగసభలో లక్షలాది మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఈ సభకు కేంద్ర సాయుధ బలగాలతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి ఆటంకం కలగకుండా పద్ధతి ప్రకారం ఆసనాల వ్యవస్థను కల్పించినట్లు, ఈ సభకు బళ్లారి జిల్లాలోని ఐదు అసెంబ్లీ క్షేత్రాల నుంచి ప్రజలు, బీజేపీ అభ్యర్థులు పాల్గొంటారని చెప్పారు. ఒక కి.మీ. పరిధిలో పార్కింగ్ వ్యవస్థ, ప్రజలు కూర్చొని మోదీ ప్రసంగం వీక్షించేందుకు సుమారు 80 వేల కుర్చీల వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బళ్లారి రూరల్, సిరుగుప్పకు గురువారంనాడు పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ సీఎం బి.ఎస్.యడియూరప్ప కుమారుడు విజయేంద్ర అభ్యర్థులపరంగా ప్రచారానికి రానున్నట్లు చెప్పారు. ఈనెల 7వ తేదీన పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషీలు సిరుగుప్పకు చేరుకుని బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు. పత్రికాగోష్టిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు జి.మురహరగౌడ బహిరంగసభ వివరాలను తెలిపారు. ఈ సందర్భంలో పార్టీ నాయకులు కె.ఎ.రామలింగప్ప, వై.తిమ్మారెడ్డి, కె.ఎస్.అశోక్‌కుమార్, సిద్దేశ్‌యాదవ్, రాజీవ్‌తొగరి తదితరులు పాల్గొన్నారు.

## బెణకల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నాగేంద్రకు వెన్నతో తులాభారం

### - అభిమానం చాటుకున్న గ్రామస్తులు


బెణకల్‌లో ఎమ్మెల్యే నాగేంద్రకు వెన్నతో తులాభారం చేసిన దృశ్యం

బళ్లారి, మే03, ప్రభాతవార్త ; రూరల్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి బి.నాగేంద్రకు అభిమానులు, గ్రామ ప్రజలు తాలూకాలోని బెణకల్ గ్రామంలో వెన్నతో తులాభారం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమకు అత్యంత ప్రీతిపాత్రుడైన ఎమ్మెల్యే నాగేంద్రకు తమ వృత్తి వెన్న వ్యాపారమని, వెన్నతోనే ఆయనకు తులాభారం చేయాలని, ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్నట్లు, ఇప్పుడు తమకు ఆ అవకాశం లభించినట్లు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. బెణకల్ గ్రామంలో స్వాతంత్ర్య పూర్వం నుంచి పాడిగేదెల పెంపకం, వెన్న, నెయ్యి ఉత్పాదన చేసి బళ్లారి నగరంతో పాటు కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ పట్టణాలకు వెళ్లి విక్రయిస్తున్నారని, బెణకల్ వెన్న, నెయ్యి ఎంతో ఖ్యాతి పొందిందని, గ్రామస్తులకు తానెప్పుడూ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే నాగేంద్ర పేర్కొన్నారు. ఈ గ్రామంలో ప్రచారం నిమిత్తం వచ్చిన తనకు గ్రామస్తులు ఒక్కసారిగా తాను వద్దంటున్నా అభిమానంతో తమతమ ఇళ్లల్లో సిద్ధం చేసిన వెన్నను డబ్బాల్లో నింపి తులాభారం చేశారన్నారు. తులాభారం చేసిన వెన్నను గ్రామంలోని ప్రజలకు పంచి పెట్టారు. ఇటువంటి ఘటనలు తనజీవితంలో ఎన్నడూజరగలేదని,గ్రామప్రజలు తనపైపెట్టుకున్న విశ్వాసం, ప్రేమాభిమానాలు ఎప్పుడూ తాను మరిచిపోలేనని నాగేంద్ర చెప్పారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్

కనగానపల్లి, మే 3 ప్రభాత వార్త : మండలంలోని తగర కుంట కొత్తూరు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు బుధ వారం పరిటాల శ్రీరామ్ స్వగృ హంలో పరిటాల శ్రీరామ్ సమక్షంలో వైసీపీకి చెందిన బసినేపల్లి కృష్ణరెడ్డి, బసినేపల్లి శరత్‌కుమార్‌రెడ్డి, బసినేపల్లి ఓ బిరెడ్డి, వద్దే ముత్యాలు, బోయ ఆంజినేయులు, దాసరి వెంకటరాముడు, వెట్టి పెద్దన్న, కొత్తురు సుబ్బిరెడ్డిలకు శ్రీరామ్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. పరిటాల సునీత ఎమ్మెల్యేగా అయ్యేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ యాతం పోతులయ్య, టిడిపి నాయకులు రాజాకృష్ణ, మాధవరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేడీఎస్ నాయకుడు ఎన్.ప్రతాపరెడ్డి కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్‌లో చేరిన ఎన్‌ప్రతాపరెడ్డిని పార్టీ కండువా వేసి ఆహ్వానం పలుకుతున్న రాజ్యసభ సభ్యుడు సయ్యద్‌నాసీర్‌హుసేన్, అల్లం వీరభద్రప్పలు

బళ్లారి, మే03, ప్రభాతవార్త ; జేడీఎస్ పార్టీ నాయకుడు, మాజీ బుడా అధ్యక్షుడు ఎన్.ప్రతాపరెడ్డి బుధవారంనాడు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్ నాసీర్ హుసేన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అల్లం వీరభద్రప్పల సమక్షంలో స్థానిక ఓ ప్రయివేట్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతాపరెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంలో మాట్లాడిన రాజ్యసభ సభ్యుడు సయ్యద్‌నాసీర్‌హుసేన్ ప్రతాపరెడ్డి తమ కాంగ్రెస్‌కు చేరడం వల్ల బళ్లారి సిటీ, రూరల్ క్షేత్రాల్లో పార్టీకి మరింత బలం వచ్చినట్లయ్యిందని, ఉత్తమ నాయకుడిగా ఉన్న ప్రతాపరెడ్డి తనదైన మద్దతుదారుల బలగాన్ని పొంది ఉన్నాడని, పార్టీకి ఈ ఎన్నికల్లో ప్రతాపరెడ్డి సేవలు అత్యావశ్యకమని పేర్కొన్నారు. బళ్లారి సిటీ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థి భరత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులపరంగా పోరాటం జరపడంతో పాటు జిల్లాలోని ఇతర సమస్యలపై పోరాటం జరిపిన ప్రతాపరెడ్డి తనకు స్వతహా చిన్నాన్న అవుతారని, కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల పార్టీకి శక్తినిచ్చినట్ల య్యిందని చెప్పారు. 2004లో జేడీఎస్‌లో తమ తండ్రి సూర్యనారా యణరెడ్డి, ప్రతాపరెడ్డిలు కలిసి ఎన్నికలు ఎదుర్కొని తన తండ్రి ఎమ్మెల్యేగా గెలిచేందుకు కృషి చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ తమ చిన్నాన్న పార్టీలో చేరి, తన గెలుపుకు సహకరిస్తుండడం సంతోషంగా ఉన్నదన్నారు. బళ్లారి సిటీతో పాటు కంప్లీ, సిరుగుప్ప, బళ్లారి రూరల్ అభ్యర్థుల గెలుపుకు కూడా ప్రతాపరెడ్డి సేవలు అందిస్తారని చెప్పారు. పార్టీ నగర, జిల్లా అధ్యక్షుడు జి.ఎస్.మహ్మద్‌రఫిక్ ప్రతాపరెడ్డిని అభినందించారు. పార్టీ నాయకులు కల్లుకంబ పంపాపతి తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులను త్వరతగతిన పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోండి..

**మొదటిపేజీ తరువాయి...** మరుగుదొడ్డి ఉండేదని ఓ వ్యక్తి మరుగుదొడ్డిని కూల్చివేసి స్థలాన్ని ఆక్రమించుకుని నిర్మాణాలు మెదులుపెట్టారని అక్కడి యువకులు కలెక్టర్ తెలియజేయగా స్పందించిన ఆమె అక్కడి స్థలాన్ని పరిశీలిస్తూ జాతీయ రహదారి ప్రక్కనే అక్రమణలు జరుగుతుంటే రెవెన్యూ అధికారులు ఏమి చేస్తున్నారని.. ఎందుకిలా జరుగుతుందని వెంటనే సర్వేయర్ ద్వార సర్వే చేయించి అక్రమణలు తొలగించి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించేలా తహశీల్దార్‌కు ఆదేశాలివ్వాలని పక్కనే ఉన్నటువంటి ఆర్డీఓ రవీంద్రకు సూచించారు. అనంతరం గజరాంపల్లి సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఉద్యోగులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ పథకాలకు సంబందించిన పోస్టర్లను ప్రదర్శించి వాటి అమలును నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే ఉపేక్షించమని తెలియజేస్తూ అభివృద్ధికి పాటుపడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళాలన్నారు. నిత్యవసర సరుకుల పంపిణీకి సంబందించి ఎండిఎం వాహనాన్ని పరిశీలిస్తూ ప్రతినెల ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వార కార్డుదారులకు నిత్యవసర సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు. నిర్మాణాలు పూర్తైన ప్రభుత్వ భవనాలకు సంబందించి సమస్యలుంటే వాటిని పరిష్కరించి వెంటనే ప్రారంభించటానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర గౌతమి అధికారులకు ఆదేశాలిచ్చారు. డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణరెడ్డి, ఆర్ఐ క్రాంతికుమార్, ఎంఈఓ జయానాయక్, ఈఓఆర్‌డి శశికళ, హౌసింగ్ ఏఈ అశ్వర్థ, ఏపిఎస్పీడిసిఎల్ ఏఈ మధుసూదన్, ఎస్ఐ చాంద్‌బాషా, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వేడెక్కుతున్న ఉక్కు సెగ

**మొదటిపేజీ తరువాయి...** ఎటువంటి త్యాగా నికైనా సిపిఎం, ప్రజా సంఘాల, కార్యకర్తలు సిద్దమని సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్రకుమార్, సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ంలోకి అధికారంలో వచ్చిన బిజెపి అన్ని ప్రభు త్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడం లాభాలు వచ్చేట టువంటి పరిశ్ర మలని బహిరంగ మార్కెట్‌లో ఉన్న దానికంటే 80 శాతం తక్కువగా ప్రైవేట్ వ్యక్తులకు అప్ప జెప్పడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అరెస్టు అయిన వారు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, సిఐటియు నగర కార్యదర్శి వెంకట్‌నారాయణ, చీమల ప్రకాష్‌రెడ్డి, ప్రసాద్, ఎన్టీఆర్ శ్రీనివా సులు, ఎర్రిస్వామి, లక్ష్మీనారాయణ, ఆటో యూని యన్ నాయకులు ఆదినారాయణ, అజామ్ బాషా, గపూర్, నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి పరమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసిం హారెడ్డి, కెవిపి ఎస్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, జీవరత్నం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెన్నహోబిళ క్షేత్రంలో వైభవంగా 'ధ్వజారోహణం'

**మొదటిపేజీ తరువాయి...** శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహుని ఉత్సవమూర్తులను శోభాయ మాన ంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి మేళతాళాల మధ్య ఉత్సవం నిర్వ హించారు. మండలంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని శ్రీవారికి ప్రీతి పాత్రమైన ఆకు పూజలు నిర్వహించగా ఆలయ సాంప్రదాయం ప్రకారం మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఉత్స వ ఉభయ దాతలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వైద్యం ఉపాధి హక్కులకై ఉద్యమిస్తాం

## - సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అన్న నరేంద్ర మోదీ ఎక్కడ - ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న జగన్ ఎక్కడ - ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ధనుంజయ

రాప్తాడు, మే 3 ప్రభాతవార్త

ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరణ చేసిన ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా విద్య వైద్యం హక్కుల కోసం ఏఐవైఎఫ్ ఉద్యమిస్తుందన్నారు. భగత్‌సింగ్‌రాజ్ గురు సుఖదేవ్ చేగువెరా ఆశయాలతో ఆవిర్భవించిన ఏఐఎస్ఎఫ్ నేటికీ 63 సంవత్సరాలు పూర్తి చేసుకుని 64వ సంవత్సరంలో పిడుగు పెరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేసేంత వరకు ఏఐవైఎఫ్ ఉద్యమిస్తుందన్నారు. కేంద్రంలో రెండో సారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రతి సంవత్సరంరెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికి నిరుద్యోగులను మోసం చేసి దేశంలో ఉన్న పరిశ్రమలను అన్ని అంబానీ అదానీలకు తాకట్టపెట్టి ఉన్న పరిశ్రమలలో ఉద్యోగాలు లేక అన్ని ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నిరుద్యోగులకు ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇచ్చిన హామీని గాలికి వదిలేసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సంస్థలలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 38 వేల పోస్టులు భర్తీ చేయకుండా తన పక్కనున్న ప్రభుత్వ సలహా దారులను పెంచుకుంటూ పోతున్నారన్నారు. రాష్ట్రంలో 32 మంది బలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును



ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న నాయకులు

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలు మానుకోకపోతే ఈ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపేంత వరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డప్ప వంశీ మనోజ్ దాదు, తేజ వికాస్, పండు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బండిశూల తిరునాల ప్రారంభం

## - ప్రారంభమైన చోటే తిరునాల ముగింపు ప్రత్యేకత

పామిడి, మే 03 ప్రభాతవార్త

తరతరాల సాంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తున్న శుడిబండి (బండిశూల) ఉత్సవాలు మండల పరిదిలోని రామరాజుపల్లి గ్రామంలో బుదవారం సాయంత్రం వేలాదిమంది ప్రజానికం మద్య ఘనంగా ప్రారంభమయ్యాయి. బండశూల ఉత్సవాలు పామిడి మండలంలోని రామరాజుపల్లిలో ప్రారంభమై పెద్ద వడుగూరు మండలం కాశేపల్లి, గుత్తిఅనంతపురం ప్రాంతాల్లో కొనసాగి తిరిగి రామరాజుపల్లిలోనే ముగియటం, మూడు ప్రాంతాలకు చెందిన ప్రజలు, భక్తులు ఆనందోత్సవాలతో పాల్గొనటం ప్రత్యేకతను సంతరించుకొంటుంది. ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ఉత్సవాలను ప్రారంభించారు. రామరాజుపల్లికి చెందిన రజకులు గుత్తిఅనంతపురం వాగు వద్దకు వెళ్ళి బట్టలు ఉతకటం తిరిగి వాటిని గ్రామస్థులకు అందించి జీవనం కొనసాగిస్తున్నారు. ఒకరోజు రాత్రి సమయంలో రజకులకు రెండు గాడిదలపై ఇద్దరు వ్యక్తులు కనిపించడం వారిని మాట్లాడించినప్పటికీ పలుకకపోవటం వారి వద్దకు వెళ్ళగా మాయం అమవ్వటం ఇలాంటి ప్రక్రియ కొన్నిరోజులు జరుగటం కారణంగా బయపడిన రజకులు గ్రామస్థులను తీసుకుని వెళ్ళగా తాము సుంకులమ్మ, ముత్యాలయ్య దేవతలం అని మా పేర్లతో వైశాఖమాసంలో ఐదు రోజుల తిరునాల జరపాలని కోరటం ఫలితంగా అప్పట్లో చాకలి ఘాటప్పకు అమ్మోరు పూనకం వచ్చి మద్దికెరలో ఓ బండి ఉంది ఆ బండి లోనే మమ్మల్ని ఊరేగిస్తూ తిరునాల జరుపాలని తెలిపినట్లు తెలియజేశారు. ఈనేపద్యంలో ప్రతిఏడాది వైశాఖమాసంలో ఆయాగ్రా మాల మద్య తిరునాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. రామ రాజుపల్లిలో ప్రారంభమైన తిరునాల సుంకులమ్మ, ముత్యాలయ్య దేవతల విగ్రహాలను రథంలో కాశే పల్లి, గుత్తిఅనంతపురంకు లాగించడం తదనంతరం వేకువ జామున తిరిగి రథం రామరాజుపల్లికి చేరటంతో తిరునాల ముగుస్తుందని వివరించారు. ఇదిలావుండగా రామ రాజు పల్లి గ్రామంలో సుంకులమ్మ, ముత్యాలయ్య పేర్లతో అనేకమంది నామదేయాలను కలిగివుండటం ఆయా దేవతలపై వారికున్న భక్తిభావం ఏపాటిదో అర్థమవుతుండగా తిరునాల ముగింపు రోజున గ్రామంలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వాములకు వారి మొక్కుబడులను చెల్లించి, దేవరను నిర్వహించటం జరుగుతుంది. రామరాజుపల్లిలో పర్యటించి బండిశూల (శుడిబండి) తిరునాలను పర్యవేక్షిస్తున్న పామిడి, పెద్దవడుగూరు పోలీస్, రెవెన్యూ, ఏపిఎస్పీ డిసిఎల్ అధికారులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గ్రామస్థులతో ఎప్పటికప్పుడు చర్చిస్తుండటం గమనార్హం.



బండిశూల తిరునాలను ప్రారంభిస్తున్న పామిడి వీరా, భోగాతి

# రేపు సత్యసాయి జిల్లా విఆర్ఓల సంఘం ఎన్నికలు

అనంతపురం, మే 03 ప్రభాతవార్త

ఈ నెల 5వ తేదిన సత్యసాయి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆ ఎన్నికల అధికారులు మన్మథరెడ్డి, లక్ష్మయ్యలు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అనంతపురం జిల్లా రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిళు మన్మథరెడ్డి, లక్ష్మయ్యలు మాట్లాడుతూ.. తాము ఈ ఎన్నికలకు అధికారులుగా వ్యవహరించనున్నామని తెలిపారు.

రాష్ట్ర కమిటీ సూచనలు, ఆదేశాల మేరకు 5వ తేది న సత్యసాయి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయ్యిందన్నారు. ఈ సమావేశానికి మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు, విజయభాస్కర్‌రెడ్డి, పెద్దన్నలు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు. పుట్టపర్తిలని సాయి ఆరామంలో ఎన్నికలు జరుగుతాయన్నారు. 5వ తేదిన ఉదయం 11 గంటల నుంచి 1 గంటల వరకు నామినేషన్లు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ఉంటాయని తెలిపారు. ఎన్నికలు అనివార్యమైతే వెంటనే ఓటింగ్ నిర్వహిస్తామని, అనంతరం ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ ఎన్నికల్లో సత్యసాయి జిల్లాకు చెందిన 32 మండల అధ్యక్ష, కార్యదర్శిలతో పాటు విఆర్ఓలు కూడా పాల్గొంటారని తెలిపారు.

# పోలీసుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నా

## - సిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ



సిపిఐ నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు

రాప్తాడు, మే 3 ప్రభాతవార్త

బుధవారం విశాఖ ఉక్కు ప్రైవే టీకరణ వ్యతిరేకంగా వామప క్షాలు, సిపిఐ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వ హించిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా రాప్తాడు నియోజకవర్గం లో కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖ రిని వ్యతిరేకంగా రాస్తారోకో కార్య క్రమాలను నిర్వహించాలని పది వామపక్షాలు పిలుపునివ్వడం జరిగింది. ఆ కార్యక్రమాన్ని నిర్వహించకుండా ప్రభు త్వం సిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు నరేష్, రాప్తాడు నియోజకవర్గ నాయకులు దుర్గా ప్రసాద్ చలపతి మహిళా సంఘం శారద బాషా పోలీసులు ముందస్తు బుధ వారం ఉదయం 5:30 గంటలకు ముందస్తు అరెస్టు చేయడం పాలకపక్షాల తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహిం చకుండా అడ్డుకోవాలని చూస్తున్నారు. మే ఒక్కటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి చెప్పదల చుకున్న అరచేతిని అడ్డం పెట్టి సూర్యోదయాన్ని ఆపడం ఎంత అవాస్తవం మో అలాగే పోలీసులు అడ్డం పెట్టుకుని ఉద్యమాలను ఆపలేరని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు.

# గంగానది పుష్కరాల్లో 1526 మంది ఆత్మబంధువులకు పిండప్రదాన కార్యక్రమం

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 3 ప్రభాతవార్త



పిండప్రదానం చేస్తున్న దృశ్యం

ప్రస్తుత పరిస్థితుల్లో మానవత్వం పూర్తిగా మాయమై పక్కవాన్ని కూడా పట్టించుకోని పరిస్థితుల్లో మానవ సంబంధాలు అన్ని మనీ సంబంధాలుగా మారుతున్న సమయంలో సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో పవిత్ర గంగానది పుష్కరాల్లో ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ లో గంగానది వద్ద దాదాపు 1526 మందికి పిండ ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సందర్భాల్లో మృతి చెందిన ఆత్మ బంధువులు ఏ ఒక్కరు ముందుకు రాకపోవడంతో అన్ని తామై వారి వారి సంప్రదాయాలను అనుసరించి సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతటితో ఆగకుండా వారందరికి ఉత్తమ గతులు కలగాలని అకాల మరణం చెందిన వారి ఆత్మలకు శాంతి కలగాలని పవిత్ర గంగానది పుష్కరాల్లో గంగా నది వద్ద 1526 మందికి వారి వారి పేర్లతో పిండ ప్రదానం చేశారు. అకాల మరణం పొందిన వీరందరికి కైవల్యం ప్రసాదించాలని నారాయణబలి హోమం, అత్యేష్టిహోమం, తిలతర్పణాలు, గోదానం, భూదానం, సువర దానం, తదితర దానాల కార్యక్రమాలను సాంప్రదాయ పద్దతిలో గుంటూరుకు చెందిన ప్రముఖ పురోహితులు రాధా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహిం చామని అనంతపురం బ్రాహ్మణులకు వివిధ రకాల దానాలు అందించి అన్నప్రసాద వితరణ చేశామని సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయసాయికుమార్ తెలిపారు.

# అక్కంపల్లి పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం

## రూ.16 లక్షల వ్యయంతో 280 మీటర్ల సిసి రోడ్డు ఏర్పాటు - అక్కంపల్లి గ్రామ సర్పంచ్ మల్లెల వడ్డే పుష్పావతి లింగమయ్య.

అనంతపురం రూరల్,మే 03 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం అక్కంపల్లి గ్రామ పంచాయితీని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధి బాటలో నడిపి స్తున్న మని గ్రామ సర్పంచ్ మల్లెల వడ్డే పుష్పావతి లింగమయ్య తెలిపారు. అక్కంపల్లి పంచాయితీలోని ఎన్ఆర్ కాలనీలో రూ.16 లక్షల వ్యయంతో 280 మీటర్లు సిసి రోడ్డు ఏర్పాటు పనులు చేపట్టడడం జరిగిందన్నారు. అనంతరం ఆమె మాట్లాడు తూ రెండు సంవత్సరాల 3 నెలల కాలంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకా ష్‌రెడ్డి సహాయ సహకారాలతో అక్కంపల్లి గ్రామ పంచాయితీలో రూ.కోటీ 50 లక్షల రూపాయల వ్యయంతో తారు రోడ్డు,సిసి రోడ్లు పనులు చేయించి పంచా యితీని అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్రామంలోని ప్రజలు,ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో పంచాయితీని మరింత అభివృద్ధి పథం లో ముందుకు తీసుకుపోవడం జరుగుతుందన్నారు. పంచాయితీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తు న్నామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సంజీవరాయుడు,వైకాపా నాయకులు అజయ్ గౌడ్, ఎర్రిస్వామి, పాల పెద్దన్న, వడ్డే సుంకన్న,బోయ శ్రీరాములు, వార్డు సభ్యులుధనుంజయ, రామాంజినే యులు,శ్రీరాములు, సర్దార్, మారెప్ప, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న సర్పంచ్ మల్లెల వడ్డే పుష్పావతి లింగమయ్య



ఎన్ఆర్ కాలనీలో సిసి రోడ్డు వేయిస్తున్న దృశ్యం

# అదనపు భద్రతలతో నూతన ఇన్నోవ క్రిష్టా టాప్ గ్రేడ్స్

అనంతపురం కల్చరల్, మే 3 ప్రభాతవార్త

నూతన ఇన్నోవా క్రిష్టా భద్రతా ఫీచర్లలో ఏడు ఎస్ఆర్ఎస్ ఎయిర్బ్యాగ్లు, ముందు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ స్టార్ట్ కంట్రోల్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబిఎస్), ఎలకో ట్రనిక్ బ్రేక్ ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ (ఈబిడి), బ్రేక్ అసిస్టెంట్ (బిఏ), 3 పాయింట్ సీట్ బెల్ట్, మెరుగైన భద్రత కోసం హెడ్ రెస్ట్ ద్వారా లభిస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ నూతన ఇన్నోవా క్రిష్టాను 50వేల రూపాయలు చెల్లించి బుక్ చేసుకోవచ్చు. వినియోగ దారులు డీలర్ ఔట్లట్లుతోపాటుగా టయోటా భారత్.కాం వద్ద ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. ఈ నూతన ఇన్నోవా క్రిష్టా నాలుగు గ్రేడ్ జి, జిఎక్స్, విఎక్స్, జెడ్ ఎక్స్ ఐదు రంగులు, సూపర్‌వైట్, ఆటిట్యూడ్ బ్లాక్ మికా, అవంత్ గ్రేడ్ బ్రాంజ్ మెటాలిక్, ప్లాటినమ్ వైట్ పెరల్, సిల్వర్ మెటాలిక్‌లో లభ్యం అవుతుందని పేర్కొన్నారు. వివాహం అందించే మెరుగైన డ్రైవింగ్ అనుభవాలను మా వినియోగదారులు ఆస్వాదించడంతోపాటు ప్రశంసిస్తారని నమ్మకంతో ఉన్నామని పేర్కొన్నారు.

# చాకలి ఐలమ్మకాలనీలో ఉచితవైద్యశిబిరం

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఏపి చేతివృత్తిదారుల సమాఖ్య వారి ఆధ్వర్యంలో ఐకాన్ ఆప్టికల్స్ సహ కారంతో చాకలి ఐలమ్మకాలనీలో బుధవారం ఉచిత కంటివైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రిన్సిపాల్ పతిక రమేష్‌నారాయణ, నెహ్రూ యు వకేంద్రం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్, ప్రముఖ రచయిత కవి గుంటి మురళికృష్ణ, ఏపి చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు లింగ మయ్య, కార్యదర్శి హరికృష్ణ, మాజీ ఉపసర్పంచు లలిత, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్ కుమార్, ఆప్తమలిస్ట్ నాగేంద్ర, ఇడిగ ప్రసాద్‌గౌడ్, కాలనీ సహాయ కార్యదర్శి భూషణ, సిపిఐ నాయకులు శ్రీన, నాగరాజు, నారాయణస్వామి పాల్గొని మాట్లాడుతూ రమేష్ తన జన్మదినం సందర్భంగా పేద, వృద్ధులకు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. ఇందులో దాదాపు 150 మందికి కంటి పరీక్షలతో పాటు రక్త నిర్ధారణ పరీ క్షలు, బిపి టెస్ట్ నిర్వహించి మందులు, ఐ డ్రాప్స్, మాస్క్, సిరప్ పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్లు అసవరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దివ్యతేజ, రాష్ట్రసేవ అవార్డు గ్రహీత జయమారుతి, తుకారాం, పనేశ్వర, దీపకిరణ్, నందిత, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు

అనంతపురం న్యూటౌన్, మే 03 ప్రభాతవార్త



సీఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న దృశ్యం

కాంట్రాక్ట్ లెక్చరర్స్ అందరిని రెగ్యులర్ చేస్తూ తాజాగాజీవోలను విడుదల చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకి, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోషియేషణ్ అనంత పురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజినేయులు బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. గత 23 సంవత్సరాల బానిస బ్రతుకులకు మంగళవారంతో తెరపడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జీవో నెంబర్ 142, 143 ద్వారా ఒకేసారి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో నియామకం పొందామని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 40 విభాగాలలో మొత్తం 5544 మందిని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు.

# 5న సత్యసాయి జిల్లా విఆర్వోల సంఘం ఎన్నికలు

అనంతపురం, మే 3, ప్రభాతవార్త, ప్రతినిధి

ఈ నెల 5వ తేదీన సత్యసాయి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు ఆ ఎన్నికల అధికారులు మన్మథరెడ్డి, లక్ష్మయ్యలు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అనంతపురం జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మన్మథరెడ్డి, లక్ష్మయ్యలు మాట్లాడుతూ తాము ఈ ఎన్నికలకు అధికారులుగా వ్యవహరించనున్నామని తెలిపారు. రాష్ట్ర కమిటీ సూచనలు, ఆదేశాల మేరకు 5వ తేదీన సత్యసాయి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయ్యిందన్నారు. ఈ సమావేశానికి మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయభాస్కర్‌రెడ్డి, పెద్దన్నలు ముఖ్యఅతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు. పుట్టపర్తిలని సాయి ఆరామంలో ఎన్నికలు జరుగుతాయన్నారు. 5వ తేదీన ఉదయం 11 గంటల నుంచి 1 గంటల వరకు నామినేషన్లు, మధ్యాహ్నం ఒంటి గంటల నుంచి 2 గంటల వరకు నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ఉంటాయని తెలిపారు. ఎన్నికలు అనివార్యమయితే వెంటనే ఓటింగ్ నిర్వహిస్తామని, అనంతరం ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ ఎన్నికల్లో సత్యసాయి జిల్లాకు చెందిన 32 మండల అధ్యక్ష, కార్యర్శులతో పాటు విఆర్వోలు కూడా పాల్గొంటారని తెలిపారు.

# సిపిఐ.సిపిఎం నాయకులు అరెస్టు



పోలీసుల ఆధ్వర్యంలో సిపిఎం,సిపిఐ నాయకులు

బుక్కరాయసముద్రం, మే 3 ప్రభాతవార్త

విశాఖ ఉక్కు ప్రయివేటిక రణ ను నిరసిస్తూ వామపక్షాల ఆధ్వ ర్యంలో బుదవారం అనంత పురంలో చేపట్టిన హైవేలో రాస్తా రోకో కార్యక్రమానికి సిపిఐ, సిపిఎం నాయకులని వెళ్ళనీయ కుండా పోలీసులు మందస్తు అరెస్టులు చేసి పోలీసుస్టేషన్ కు తరలించారు.అనంతరం సొంత పూచికత్తు పై విడుదలచేశారు.ఇందులో సిపిఐ నాయకులు శింగనమల నియోజకవర్గం కార్యదర్శి నారాయణ స్వామి ,మండల కార్యదర్శి మర్రిస్వామి,కమిటి సభ్యలు వెంకట్, హరిక్రిష్ణ,సిపిఎం నాయకులు మండల కార్యదర్శి కుళ్ళాయప్ప,పుల్లయ్య తదితిరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా సాగిన ధర్మోపనయనాలు



ఉపనయనం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 3 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని మొదటి రోడ్డు శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరామాలయంలో 22 మంది బ్రాహ్మణులకు శాస్త్రోక్తం గా ఉపనయన కార్యక్రమం బుధవారం జరిగింది. బ్రాహ్మణ ఉపన యన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపనయన కార్యక్ర మా నికి ఉచిత వటులకు ఉపన య న కార్యక్ర మం జరిగింది. అనంతరం అన్నసంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ ఉపనయన సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శివరాం, టిఎస్ సాయిశివరాం, కోశాధికారి రాఘవేంద్రజోషి, సత్యప్రసాద్, రమణ, రామసుబ్రమణ్యం, రఘురామారావు, మధుసూదన్, ఎన్వి రమణ రావు, సుబ్బారావు, రవికుమార్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాని పరామర్శించిన ఏఓ

అనంతపురం రూరల్, మే 03 ప్రభాతవార్త:



రైతు సూర్యనారాయణ రెడ్డి కుటుంబాని పరామర్శిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి గ్రామానికి చెందిన రైతు గువ్వల సూర్యనారాయణరెడ్డి మంగళవారం ఉదయం విసపుగుళికలు మింగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో రైతు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను తెలుసుకోవడానికి మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వ ర్లప్రసాద్,గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్,కార్యదర్శి రామ కృష్ణ, విఆర్ఓ రమేష్‌లతో కలసి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆధైర్యప డవండి రాష్ట్ర ప్రభుత్వంన నుంచి అంద వలసిన ఆర్థిక సహాయంను అందజేస్తామని భరోసా కల్పించారు.

# ప్లేస్మెంట్ డ్రైవ్ లో 37 మందికి ఉద్యోగాలు



ఉద్యోగాలు పాధించిన విద్యార్థులు

ఎస్కేయూ,మే 3, ప్రభాతవార్త: ఎస్కేయూలో చైతన్య గ్రూప్ నిర వ్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్‌లో 37 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు రిజిష్టార్ ప్రొఫెసర్ లక్ష్మయ్య ఆ ఫర్ లెటర్లు అందిచారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం,ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ అనిత పాల్గొన్నారు.

# జగనన్న విదేశీ విద్యా దీవెన

అనంతపురం న్యూటౌన్, మే 03 ప్రభాతవార్త

ఎస్‌టి విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించటానికి జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా టాప్ 200 యూనివర్సిటలలో చదువుటకు అర్హులని, ఆసక్తి గల ఎస్‌టి విద్యార్థులు జననభూమి. ఎపి. జిఓవి.ఇన్ అను వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 31 ఆఖరు అని అనంతపురం డిటిడబ్ల్యూఓ అన్నదొరై బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రేపు సర్వసభ్య సమావేశం

అనంతపురం రూరల్,మే03ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలసర్వసభ్య సమావేశంను ఈ నెల 5న శుక్రవారం ఎంపిపి వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ బాబా ఫక్రుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హజరుకావడం జరుగుతుందని ఈ సమావేశంలో మండలంలో ఇప్పటివరకూ చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు భవిష్యత్తులో చేపట్టవలసిన పనులపై చర్చించడం జరుగుతుందని కావున సర్పంచులు, ఎంపిటిసిలు,ప్రజాప్రతినిధులు, అధికారులు అందరు హాజరుకావాలని ఆయన కోరారు.

# పాళ్యంతండాలో రైతు ఆత్మహత్య

పామిడి, మే 03 ప్రభాతవార్త



భీమన్ననాయక్ మృతదేహం

మండల పరిదిలోని పాళ్యంతండా గ్రామంలో రైతు భీమన్ననాయక్ (59) పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన బుధవారం చోటుచుసుకుంది. సంఘటనకు సంబందించి మృతుడు భీమన్ననాయక్ బందు వులు తెలిపిన వివరాలిలావున్నాయి. గ్రామానికి చెందిన భీమన్నా యక్‌కు బార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు సంతానం అన్నారు. తనకు ఉన్నటువంటి ఏడెకరాల వ్యవసాయ పొలంలో వేరుశెనగ పంటను సాగు చేశాడన్నారు. పంటను సాగు చేసేందుకు విత్తనాలు, ఎరువుల కొనుగోలు కోసం అప్పులు చేశాడని తెలిపారు. అప్పులు ఇచ్చిన వారు తీరుకున్న అప్పు చెల్లించాలని వత్తిడి తీసుకురావటం సాగు చేసిన పంట ఇంకా చేతికం దకపోవటంతో మనోవేధనకు గురైన రైతు భీమన్ననాయక్ పట్టణానికి వచ్చి మద్యం బాటిల్‌తో పాటు పంటకు పిచికారి చేసే మోనోక్రోటోపాప్ మందును తీసుకెళ్ళి ఇంటికి చేరుకుని సేవించాడన్నారు. పొలానికి వెళ్ళిన కుమారులు తమ తండ్రి ఎంతసేపటికీ పొలానికి రాకపో వటంతో అనుమానం వచ్చి తల్లిని చూసి రమ్మని పంపగా అమె ఇంటికి చేరుకుని చూడగా విగతజీవిలా కిందపడున్న విషయాన్ని కుమారులకు తెలియజేయగా వారు వచ్చి పురుగుల మందు సేవి ంచినట్లు గుర్తించి వెంటనే ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించటం జరిగిందన్నారు. రైతులు భీమ న్ననాయక్ మృతి బాధాకరం అని ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# వివాహానికి ఆర్థిక సాయం

శింగనమల, మే 3 ప్రభాతవార్త



ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామ నివాసి రమావత్ సాలమ్మ, రమావత్ పాండునాయక్ కుమార్తె లక్ష్మిభాయి వివాహానికి బుధవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..నిరుపేదల కుటుంబాల వివాహాలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో సంతోషకరమని, వారి వైవాహిక జీవితం ఆనందంగా, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌నాయక్, మాజీ డీలర్ శీనానాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు నరసింహానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గోల్కొండ వెంకట రమణ స్వామి కళ్యాణం

## - హాజరు కానున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, మే 3 ప్రభాతవార్త



గోల్కొండ వెంకటరమణ స్వామి

నేడు మండల కేంద్రంలో వెలిసిన శ్రీ లక్ష్మి గోల్కొండ వెంకటరమణ స్వామి కళ్యాణం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జొనలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి హాజరై స్వామివారి కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

# కుర్లపల్లయ్య స్వామి దేవాలయానికి లక్ష రూపాయలు విరాళంగా అందించిన తోపుదుర్తి

అనంతపురం, మే 3 ప్రభాతవార్త బ్యూరో



పూజలు నిర్వహిస్తున్న తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి మండలం చిన్నపల్లిలో వెలిసిన కుర్లపల్ల య్యస్వామి ఆలయానికి వైఎస్ఆర్‌సిపికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి (చందు) లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. నూతనంగా నిర్మించిన ఈ ఆలయ ప్రతిష్ట, స్వామి వారి జల్దిపూజ బుధవారం జరిగింది. తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిపిఐ నాయకులు ముందస్తు అరెస్ట్

పెద్దవడుగూరు, మే 3 ప్రభాతవార్త



సిపిఐ నాయకులను స్టేషన్‌కు తరలించిన దృశ్యం

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిరసిస్తూ ఈ నెల 3,4 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన రాస్తారోకోలకు మద్దతుగా పెద్దవడుగూరు మండలంలోని సిపిఐ సీనియర్ నాయకులు సూర్యానా రాయణరెడ్డి పిలుపు మేరకు మండల కార్యదర్శి వెంకటరా ముడుయాదవ్, సిపిఐ నా యకులు ముత్యాలరెడ్డిలను బుధవారం ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపే వరకు రాజకీయ పార్టీలు అన్ని కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# గృహ ప్రవేశ వేడుకకు హాజరైన దేగల

శింగనమల, మే 3 ప్రభాతవార్త



కానుక అందిస్తున్న దేగల కృష్ణమూర్తి

మండల పరిధిలోని తరిమెల గ్రామానికి చెందిన మిద్దూరు వరలక్ష్మి, మిద్దూరు రామాంజినేయులు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి బుధవారం తెలుగుదేశం పార్టీ అనంతపురం అధికార ప్రతినిది దేగల కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహ కుటుంబ సభ్యులకు కానుకలను అందజేశారు. ఆయన వెంట కోయగూర పెద్దన్న, తరిమెల చిరంజీవి, భానుప్రకాష్, శివ, సుబ్బన్న తదితరులు హాజరయ్యారు.

04ATP03_04ATP03.qxd 03-05-2023 PM 11:05 Page 1



# ప్రజలకు జవాబుదారి తనంగా ఉంటాం

## - ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నాం - అభివృద్ధిని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలను పట్టించుకోం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మే 3 ప్రభాతవార్త

ప్రజలకు జవాబు దారీ తనంగా ఉంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అధికార ప్రాధాన్యత ఇస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 14, 15 డివిజన్ల పరిధిలో స్థానిక కార్పోరేటర్లు అబూ సాలెహా, గూడూరు మల్లికార్జునలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమాలను వివరిస్తూ, ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ నియోజకవర్గంలో ఎనినకల సమయంలో ఇచ్చిన హామీలను పరిష్కరించే దిశగా రూ.800 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా సచివాలయంకు రూ.20 లక్షలు కేటాయించి ఆయా సమస్యలను పరిష్కరించి, ప్రజా అభిప్రాయానికి ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. అయితే తాము చిత్తశుద్ధితో నగరాభివృద్ధికి కృషి చేస్తూ నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా కళ్లుండి కబోదిల్లా అభివృద్ధి చూసి కూడా ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తుండటం దౌర్భాగ్య కరమన్నారు. తాము ప్రజలకు జవాబు దారీ తనంగా ఉంటాము తప్పా ప్రతిపక్ష పార్టీలకు కాదని



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

ఆయన స్పష్టం చేశ్వారు. అదే విధంగా గత ఐదేళ్ల టీడీపీ పాలనలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, జనసేనలు పరిపాలించినా నగరాభివృద్ధిని ఏ నాడూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కోవిడ్ వంటి విపత్తు ఎదురైనా రాష్ట్రంలో సంక్షేమంతోపాటు అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ ప్రజా మన్ననలు చూరగొంటున్నామన్నారు. తమపై విశ్వాసం ఉంది కాబట్టే ప్రజలు ప్రతి ఎన్నికల్లోనూ తమ పార్టీకి మద్దతుగా నిలిచారని అదే విధంగా 2024 ఎన్నికల్లో కూడా మరోమారు వైసీపీకే ప్రజలు ఆదరిస్తారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# పట్టా పొందిన ప్రతి ఒక్కరూ ఇళ్లను నిర్మించుకునేలా చర్యలు చేపట్టండి

## - వజ్రకరూరులో జగనన్న కాలనీ సందర్శనలో అధికారులకు సూచించిన కలెక్టర్ యం.గౌతమి
## - ఇళ్లు కట్టుకోని లబ్దిదారులతో సమావేశాలు పెట్టి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని ఆదేశం

ఉరవకొండ, మే 3 ప్రభాతవార్త

ఇంటి స్థలం పట్టా పొందిన ప్రతిఒక్క లబ్ధిదారు తప్పక ఇంటిని నిర్మిం చుకునేలా లబ్ధిదారులను చైతన్యపర్చాలని జిల్లా కలెక్టర్ యం.గౌతమి స్థానిక అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ వజ్రకరూరు మండల కేంద్రంలో జగనన్న కాలనీను సందర్శించి నిర్మాణంలో ఉన్న గృహాలను, వివిధ కారణాలతో అర్ధాంతరంగా ఆగిపోయిన గృహాలను, ఇంటి నిర్మాణాలు చేపట్ట కపోవడంతో ఖాళీగా కనిపిస్తున్న స్థలాలను పరిశీలించారు. సదరు లే అవుట్ లో ఎంత మందికి పట్టాలిచ్చారు, ఇళ్ల నిర్మాణాలపై స్థానిక అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే కాలనీలో నిర్మాణం పూర్తీ అయిన ఒక ఇంటిని కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. లబ్ధిదారులు ఇళ్లు కట్టుకోకపోవడానికి కారణాలు తెలుసుకొని వారికి వైకేపీ ద్వారా రుణసాయం ఇప్పించి నిర్మాణాలు ప్రారంభించుకొని పూర్తీ చేసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవీంద్ర, తహశీల్దార్ అనీల్‌కుమార్, ఎంపీడీఓ శ్రీనివా సులు, ఎంపీపీ రమావత్ దేవి, సర్పంచ్ మోనలిసా, హౌసింగ్ డీఈఈ హనుమప్ప, ఏఈ చెన్నారెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ చంద్రశేఖర్, ఏఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



వజ్రకరూరు జగనన్న కాలనీలో పర్యటిస్తున్న కలెక్టర్ యం.గౌతమి



నూతనంగా నిర్మించుకున్న ఇంటిని రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న కలెక్టర్

**రైతు భరోసా కేంద్రంలో కొనసాగుతున్న పప్పుశెనగ కొనగోళ్లను పరిశీలన :** మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ యం.గౌతమి అక్కడ రైతుల నుండి జరుగుతున్న పప్పుశెనగ కొనగోళ్లను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత మంది రైతుల నుండి ఎంత మేర పప్పుశెనగ కొనగోలు చేశారు, రైతుల్లో స్పందన ఏవిధంగా ఉందన్న విషయాలపై ఆరా తీశారు. రైతు భరోసా కేం ద్రం ద్వారా రైతులకు ఏఏ సేవలను అందిస్తున్నారని ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ రైతు లకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లన్నీ అర్హులైన రైతులకు అందేలా చూడాలని విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దన్నారు.

# అనంతలో 4, 5 రోజుల్లో వర్షాలు వస్తాయి

## - జిల్లా కలెక్టర్ గౌతమి వెల్లడి

అనంతపురం, మే 3 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా ప్రజలకు తెలియజేయడమేమనగా, రానున్న 4, 5 రోజుల్లో అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నరని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విపత్తు నిర్వహణ సంస్థ తరఫున జిల్లా కలెక్టర్ గౌతమి ఒక ప్రకటనలో తెలియజేసినారు. కావున జిల్లాలోని ప్రజలందరూ తగు జాగ్రత్తలు అనగా నీటి ప్రవాహముల దగ్గరగా ఉన్నప్పుడు, ఉరుములు మెరుపులు వచ్చు సమయములో పిడుగుపాటుకు అవకాశము ఉంటుందని, కావున చెట్లు కింద, చెట్ల సమీపములో, టవర్స్, చెరువు దగ్గర ఉండరాదన్నారు. ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్ వస్తువులు ఇతర పరికరాలు మొబైల్ ఫోన్ ఉపయోగించరాదు. విద్యుత్ తీగలకు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోనవలసిందిగా కోరడమైనది. ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 8500292992నకు ఫోన్ చేయవలసిందిగా ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# శ్రీ జరుట్ల రామలింగేశ్వరస్వామిను దర్శించుకున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

## - ఆలయంలో ప్రత్యేక పూజలు, తీర్థప్రసాదాలు అందించిన అర్చకులు

ఉరవకొండ, మే 3 ప్రభాతవార్త

వజ్రకరూరు మండల పరిధిలోని దక్షిణ కాశీగా పిలువబడే జె.రాంపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ జరుట్ల రామలిం గేశ్వంస్వామి వారిని బుధవారం ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ దర్శించుకున్నారు. ఆయన ఆలయానికి చేరుకోగానే అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. ఆయనకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు నూతేటి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. కాగా కౌకుంట్ల పంచాయితీ పరిధిలోని వై.రాం పురంలో వెలసిన శ్రీ ఎర్రితాతస్వామి ఆలయం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు.





జె.రాంపురం గ్రామంలో శ్రీ జరుట్ల రామలింగేశ్వరస్వామి వారిని దర్శించుకొంటున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ దృశ్యాలు

# సంక్షేమ పథకాల రథసారధి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

## వైకాపా ప్రభుత్వంలో జరిగిన మంచిని ప్రతి కుటుంబానికి వివరించిన ఎమ్మెల్యే.జెడ్పీ చైర్మన్

అనంతపురం రూరల్, మే 03 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో ప్రజల నుంచి మంచి స్పందన రావడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని సచివాలయం 3 పరిధిలోని వివిధ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జెడ్పీ చైర్మన్ బోయ గిరిజ మ్మ,ఎంపిటిసి గాయిత్రిదేవి,యూత్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు,సర్పంచ్ తేజశ్వణి,మండల,స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నయా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి వివరించారు. నాలుగు సంవత్సరాలలో 98 శాతం హామీలు అమలు చేసిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిపెస్టోకు సరికొత్త నిర్వచనం చూపించారన్ని ప్రజలకు తెలియశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు,కులాలకు, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణీకంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ వస్తుందని వీటిని చూచి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు సిఎంపై పని కట్టుకుని దుసుప్రచారం చేస్తు న్నారు.కావున సిఎంగా జగనన్న ఉంటేనే మంచి జరుగుతుందని మరోమారు జగనన్నను సిఎం గా ఆశీర్వాదించాలని మహి ళాలను ఆయన కోరారు. ఎం డియు వాహనం వద్ద రేషన్ బి య్యం తీసుకుంటున్న మహి ళాలతో ఎమ్మెల్యే



సంక్షేమ పథకాల లబ్ది పత్రాలను అందిస్తు న్న ఎమ్మెల్యే.జెడ్పీ చైర్మన్.నాయకులు

మాట్లాడి రేషన్ మీకు సక్రమంగా అందుతుందా అమ్మ, ప్రతి నెల ఎండియు వాహనం మీ ఇంటీ వద్దకు వస్తుందా లేదా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని మహిళా లను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్ర మంలో ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య, బిసినాయకుడు ధనుం జయ యాదవ్, మాజీమార్కెట్ యార్డ్‌చైర్మన్లు నాగేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, జడ్పీటిసి చంద్రకుమార్, కన్వీనర్ పవన్‌కు మార్ ,ఎంపిటిసి వద్దేశ్రీనివాసులు, వైకాపా నాయకులు,వలి, రామస్వామి,రెడ్డప్ప, బాషా, అన్ను,సలీం,జాఫర్, అధికారులు ఎంపిడిఓ బాబాఫకృద్దీన్, శ్రీవాసులురెడ్డి, సోమశేఖర్,నల్లప్ప, మనోజ, బాలన్న, పవన్‌పం చాయితీకార్యదర్శి లక్ష్మినారా యణ, సచివాలయ కార్యదర్శిపవన్ కుమార్, స్థానికనాయ కులు,సచివాలయ సిబ్బంది, వార్డుసభ్యులు, వలంటర్లీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం పరిధిలో 20 లక్షలతో అభివృద్ధి పనులు

## - ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

గుడిబండ, మే 3 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్నాల పథకం ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూర్చారని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. గుడిబండ మండల పరిధిలోని ఆచారి పాలెం గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందించామని వివరించారు. ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. అదే విధంగా సచివాలయ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించడంతో పాటు 20 లక్షల రూపాయలు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని, కావున రానున్న ఎన్నికల్లో ప్రజలు వైఎస్. జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తూ మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళిని, విఆర్ఓ నరసింహమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహరాజు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఓబులదేవర చెరువు, మే 3 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు. బుధవారం ఓబుళదేవర చెరువు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో వైద్య సిబ్బంది వివరాలను సిహెచ్ఓ శుభాశినిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవ లు, మందుల వివరాలు, పరిశుభ్రతపై ఆరా తీశారు. పారిశుద్ధ్యం, పరిశు భ్రతకు ఆసుపత్రులు చిరునామాగా ప్రభు త్వ ఆసుపత్రులు నిలవాలన్నారు. వైద్య వృత్తి ఎంతో గౌరవ ప్రధమైనదని వైద్యులు ప్రజలకు ఎల్లవేళల అం దుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే ఫ్యామిలీ ఫిజీషియన్, కాన్‌సెప్ట్‌ను సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు చేపట్టాల న్నారు. గ్రామ సచివాలయం వారీగా జనసంఖ్యను పరిగణలోకి తీసుకుని వ యస్సు వారీగా వివిధ రకాల ఆరోగ్య సమస్యలు గుర్తించాలన్నారు. ఎఎన్ ఎం, ఆశా, సిహెచ్ఓలతో ప్రతి వారం సమావేశం ఏర్పాటు చేసుకుని ఆరోగ్య కేంద్రాల పరిధిలో చేపట్టాల్సి న చర్యలపై తగు సూచనలు చేయాలన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు



అంగన్‌వాడీ కేంద్రం రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**గర్భవతులు, రక్తహీనత కలిగిన మహిళలకు పోషక ఆహారం తప్పనిసరిగా అందించాలి :** అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులు, రక్తహీనత కలిగిన మహిళలకు పోషకాహారం తప్పక అందించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. బుధ వారం మహ్మదాబాద్ క్రాస్ లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమ యపాలన పాటించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయమ్మకు కలెక్టర్ సూచి ంచారు. స్టాక్ రిజిస్ట్రార్ పరిశీలించి ఫుడ్ బ్యాలెన్స్ పరిశీలించారు. విద్యార్థుల నమోదు పట్టికను ఆరాతీశారు. రెండవ ప్రాధా న్యతగా బాలింతలు, చిన్నారులు, ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. మండలంలో ఎక్కడ కూడా పోషకాహార లోపం, మాల్‌న్యూట్రీషన్ పిల్లలు కానీ, రక్తహీనతతో మహిళలు కనిపించ కూడదన్నారు. సచివాలయ స్థాయి నుంచి మండల స్థాయి వరకు వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాల్సి న అవసరం ఉందన్నారు. డిఎం అండ్ హెచ్ఓ కృష్ణారెడ్డి, తహశీల్దారు పి.శ్రీధర్, ఈఓఆర్డి రాజశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరిగతి భూసేకణ పూర్తీ చేయండి

## - సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తిరూరల్, మే 03, ప్రభాతవార్త

జిల్లాలో వివిద జాతీయ రహదారులకు సంబంధించి భూ సేకర ణ ప్రక్రియను త్వరితగతిన పూర్తీ చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబ ంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం నందు తన ఛాంబర్‌లో అధికారులతో సమవేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట ్లాడుతూ, జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, 342, 716-జి, కదిరి బైపాస్ కౌలేపల్లి రైల్ఓవర్ బ్రిడ్జి తదితర రహదారులకు సంబంధించి భూ సేకరణ వేగవంతం చేయా లని, ఇందులో ఏమైనా సమస్యలు నెలకొంటే వెంటనే పరిష్కరించా లనా న్రరు. సకాల ంలో భూసేకరణ పూర్తీ చేయడం ద్వారా జాతీయ రహదారుల నిర్మాణం వేగవంతం అయ్యే అవకాశం ఉందని, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో పుట్టపర్తి, కదిరి, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, కలెక్టర్ జి.సెక్షన్ సూపరి ంటెండెంట్ బాలాజీ, నేషనల్ హైవే ఇఇ మధుసూధన్, నేషనల్ హైవే డిఇ గిడ్డయ్య, ఆయా మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్



హాజరైన సంబంధిత శాఖల అధికారులు

# తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం

అనంతపురం అర్బన్, మే 3 ప్రభాతవార్త

నగరాభివృద్ధిలో రోడ్డు ప్రధాన భూమిక పోషిస్తాయని, కానీ నగరంలోని అన్ని వార్డులలో ఎక్కడ చూసినా గుంతల మయంగా మాండంతో ప్రజలు వాహనాలలో ప్రయాణించాలంటేనే ఇబ్బందులకు గురవుతూ న్నరని టీడీపీ శ్రేణులు పేర్కొ న్నారు. బుధవారం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు పట్టణంలోని తెలుగు మహిళ నగరాధ్యక్షులు విజయశ్రీసాయి ఆధ్వర్యంలో 13వ డివిజన్‌లో ఇదేమి ఖర్మరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. డివిజన్‌లో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. పలువురు మహిళలు మాట్లాడుతూ.. పథకాలకు డబ్బులు ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కుంటున్నారని, నిత్యావసర వస్తువుల ధరలు తోపాటు గ్యాస్, పెట్రోల్, డీజిల్, కరెంట్, చెత్తపన్ను, నీటిబిల్లు, ఆర్టిసి చార్జీలు పెంచడంతో చాలి చాలని సంపాదనతో బతకలేకున్నామని వాపోయారు. వైసీపి ప్రభుత్వానికి బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నామని, ఒక్క అవకాశం ఇమ్మని చెప్పడంతో నమ్మి మోసపోయామని, వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతామని పేర్కొన్నారు. టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ.. అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి నగరాభివృద్ధికి చేసిన కృషి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, మాజీ కార్పోరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న టీడీపీ నేతలు



ప్రజలతో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

# రథోత్సవంలో పాల్గొన్న గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరం టౌన్, మే 3 ప్రభాతవార్త

ధర్మవరంలో బుధవారం జరిగిన చెన్నకేశవస్వామి వారి రథోత్స వంలో మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మడుగు తేరు వేడుక పూర్తయిన తరువాత ఆయన రథానికి పూజలు చేసి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

వేదపండితులు గోనుగుంట్లకు దవ శవస్త్రంతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లా డుతూ చెన్నకేశవుని కృప కటాక్షాలతో ధర్మవరంకు సుపరిపాలన రా వాలని, నియోజకవర్గ ప్రజలు క్షేమంగా సుఖ సంతోషాలతో జీవించాలని కో రుకు న్నట్లు తెలిపారు. సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న చేనేత పరిశ్రమ అ భివృ ద్ధిపథంలో రాణించి చేనేత కార్మికుల కష్టా లు తీరాలని ఆయన ఆకాంక్షించారు. ఉ త్స వంలో ఆయనతో పా టు పలువురు అనుచ రవర్గం పాల్గొంది.



రథంలోని అమ్మవారల సమేత స్వామివారికి మొక్కుతున్న గోనుగుంట్ల

# గృహనిర్మాణం పనులను వేగవంతం చేయండి

## డిప్యూటీ కలెక్టర్ నరసింహారెడ్డి

బుక్కరాయసముద్రం, మే 3 ప్రబాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా చేపట్టిన జగనన్న కాలనిల్లో నిర్మిస్తున్న ఇండ్లను వేగవంతం చేయాలని సంబందిత హౌసింగ్ అదికారులను ఆదేసించారు. బుద వారం బుక్కరాయ సముద్రం మండల ప్రజా పరిషత్ కార్యల యంలో ప్రత్యే సమావేశం నిర్వ హించారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతూ ఈ నెల 12వ తేది జగనన్న కాలనిల్లో నూతన గృహప్రవేశాలు ఏర్పాటు చేయ దం జరిగుతుంన్నారు. అంతలోపు గృహనిర్మాణం పనులను వేగవంత చేయా లన్నారు. బుక్కరా యసముద్రం మండలంలో మొత్తం ఎన్ని గృహాలు పూర్తిఅ యినవి అని వివరాలు సేకరించారు.ఈ సందర్బంగ హౌసింగ్ ఎఇ రాజశేఖ ర్‌రెడ్డి మాట్లడుతూ బుక్కరాయ సముద్రం మండలంలో 2384 గృహాలు మంజూరు అయినవి ఇందులో 943 పూర్తి అయినవి,ఆర్‌సి 129, ఆర్ఎల్ 230,బిఎల్ 916, బిబిఎల్ 191, ఎన్ఎస్ 5 ఈ దశల్లో నిర్మాణాలు జరుగు తున్నాయన్నారు. లబ్ధిదారులకు అవగా హన కల్పించి వేగవంతం చేయాలని సూసించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు కేశవర్దనరెడ్డి,( కిష్టానాయక్, నాగ జ్యోతి,మండల ప్రత్యేక అదికారి శ్రమన్నారాయణ, ఎంపిడిఓ తేజ్యోత్స్న,హౌసింగ్ ఎఇ రాజశేఖర్‌రెడ్డి,హౌసింగ్‌సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు